క్లుప్తంగా

అమ్మవార్లకు కుంకుమార్చనలు



పెనుగొండలో మహిషాసురమర్ధనీకి కుంకుమార్చనలు చేస్తున్న అర్చకుడు

పెనుగొండ: సుప్రసిద్ధ శ్రీ నగరేశ్వర మహిషాసురమర్ధనీ, వాసవీ కన్యక పరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవార్లకు కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయం కిటకిటలాడింది. మూలవిరాట్ అమ్మవారి దర్శనం అనంతరం అఖిల భారత శ్రీ వాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలోని వాసవీ శాంతి ధాంలో వాసవీ మాతను దర్శనం చేసుకుని పూజలు నిర్వహించి, జ్యోతిర్లింగాలకు స్వయంగా అభిషేకం చేసుకున్నారు.

నేడు స్పందన రద్దు

నరసాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కారణంగా సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం రద్దు చేసినట్టు సబ్‌కలెక్టర్ ఎం.సూర్యతేజ ఆదివారం విలేకరులకు చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గనమించాలని కోరారు. మళ్లీ వచ్చే సోమవారం యథావిధిగా స్పందన కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: ముత్యాలపల్లిలో ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ ఈఓ డి.రామకృష్ణంరాజు, ఆలయ పాలకవర్గ చైర్మన్ కొల్లాటి రామారావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

నరసాపురం రూరల్: క్షర, అక్షర, పురుషోత్తములైన మూడు ఆత్మల విధానమే త్రైత సిద్ధాంతం అని ఈ వాస్తవమైన జ్ఞానాన్ని తెలియజేయాలన్నదే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యమని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి మామిడికుదురు కమిటీ అధ్యక్షులు బండారు సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం నరసాపురం పట్టణంలోని ఎల్బీచర్ల గ్రామంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అభిమన్య, రాజు, హనుమంతరావు, బ్రహ్మజీ, వెంకటకృష్ణ, శ్రీను, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహాలక్ష్మి అమ్మవారి జాతర

మొగల్తూరు: స్థానిక కోట ప్రాంతంలో ఉన్న శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

దాడిపై కేసు నమోదు

భీమవరం అర్బన్: అన్యాయంగా కొట్టి గాయపరిచాడని వ్యక్తి ఫిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. నరసింహపురంలోని రాజుల కాలనీలో పాక జాన్ నివాసముంటున్నాడు. సాయంకాలం ఇంటి సామగ్రి తీసుకువెళ్లడానికి ఇంట్లోకి వెళుతుండగా పొరుగున ఉన్న బొక్కా కృష్ణ దుర్భాషలాడుతూ అన్యాయంగా కొట్టి గాయపరిచాడు. ఈ మేరకు బాధితుడు పాక జాన్ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై మోహన్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాకీ తీర్చాలని అడిగితే..

భీమవరం అర్బన్: పాత గొడవలను పురస్కరించుకుని ఆదివారం ఇద్దరి మధ్య గొడవ జరిగి ఘర్షణకు దారి తీయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. దెయ్యాలతిప్ప గ్రామానికి చెందిన రామాని రమేష్‌కు అదే గ్రామానికి చెందిన తిలకలపూడి శ్రీనివాస్ నగదు బాకీ పడ్డాడు. వీరిద్దరికి గతంలో పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రామాని రమేష్ డబ్బులు ఇవ్వాలని తిలకలపూడి శ్రీనివాస్‌ను అడగ్గా దుర్భాషలాడి తనను, తన భార్యను చంపేస్తానని బెదిరిస్తున్నాడని రామాని రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్ మహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూదరుల అరెస్ట్

పాలకోడేరు: పాలకోడేరులో పేకాడుతున్న ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,100 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

పేదల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ లక్ష్యం

- ఘనంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం
- సంబరాలు చేసుకున్న అభిమానులు



పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



పోడూరులో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు



పెనుగొండలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



కోడమంచిలిలో కేక్ కట్ చేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందిర



సిద్ధాంతంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న నాయకులు

పాలకొల్లు అర్బన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు పేదల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ (వైఎస్సార్ సీపీ) పార్టీని స్థాపించారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కారాలయ ఆవరణలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జెడ్పీచైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి కవురు శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎస్సీ కమిషన్ మెంబర్ ఆనందప్రకాష్ ఎగురవేసి మాట్లాడారు. దేశ చరిత్రలో 52 శాతం ఓట్లు సాధించి అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీ వైఎస్సార్ సీపీ అని అన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చింతలపూడి పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, గవర కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్లు బొడ్డేటి సూర్యనారాయణ, పెదపాటి పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీటీడీసీ బాబు, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి విన్సిస్టన్‌బాబు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాసరావు, కావలి శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, నంబూరు గంగా పవన్, మామిడి బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, పెన్మెత్స ఏసురాజు, చింతపల్లి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు మద్దా చంద్రకళ, కర్రా జయసరిత, డేగల సూర్యప్రభ, బొండపల్లి గిరిజ, కడలి రామలక్ష్మి, పాల్గొన్నారు.

సంక్షేమం లక్ష్యంతోనే వైఎస్సార్‌సీపీ

నరసాపురం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతోనే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం జరిగిందని వైఎస్సార్‌సీపీ కేంద్రపాలక మండలి సభ్యుడు, సీనియర్ నేత పీడీ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నరసాపురంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా పీడీ రాజు, చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తరహా సువర్ణ పాలన అందించడానికి యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలుతో పేదల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడుతూ జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పాలనను ఇంటి ముంగిటకు తీసుకురావడం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలు అందించడం లాంటి కీలక నిర్ణయాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని,పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు కామన బుజ్జి, పప్పుల రామారావు, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు,యూత్ అధ్యక్షులు చదలవాడ మెర్లిన్, గోరు సత్తిబాబు, పెమ్మాడి మోహన్‌లాల్, కౌన్సిలర్లు అడిదల శరత్, సిర్రా కాంతమ్మ, గొల్ల జయరాజ్‌సింగ్ పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోడూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి తదనంతరం కేక్ కటింగ్ చేశారు. ఆయా కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గుంటూరు పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి, సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, సర్పంచ్ సెట్టిబత్తుల సువర్ణ రాజు, గుడాల చంటి, రామణ, వీర్రాజు ఇళ్ల లక్ష్మీ చంద్రిక, సొసైటీ అధ్యక్షుడు రుద్రరాజు శివాజీ రాజు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ చేకూరి సూరిబాబు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: వైఎస్సార్ సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం పెనుగొండ మండలంలో ఆదివారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. పెనుగొండలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి మండల కన్వీనర్లు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి,



ఆచంటలో కేక్ కట్ చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు



పెనుమంట్రలో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

బాలం సత్తిరాజు, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సొసైటీ ప్రెసిడెంటు కేశవరపు గణపతి, ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి,పార్టీ నాయకులు పోడూరి రామయ్య, మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, చిన్నం రామిరెడ్డి, కాసాని పెద్దిరాజు, పోడూరు అప్పాజీ, దంపనబోయిన బాబూరావు, వేండ్ర లీలా వెంకట రమణ పాల్గొన్నారు. ఇలపర్రులో వైఎస్సార్ కూడలి వద్ద 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్ పర్సన్ యాండ్ర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, పీతల మందులు, సాదే గోపాలం, మధు, దిడ్ల వెంకట్రావులు పాల్గొన్నారు. సిద్ధాంతంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ఎంపీటీసీ చిన్నం ఏడుకొండలు, పార్టీ నాయకులు కవురు వెంకటేశ్వర్లు, శీలం ఏడుకొండలు, చింతపల్లి ప్రసాద్, నక్కా బోస్, రొక్కాల ధనరాజ్, మాకా కొండయ్య, గెడ్డం వెంకట్రావు, నక్కా లారా ప్రసాద్ పాల్గొన్నారు.

ఆచంట మండలంలో

ఆచంటలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి, సీనియర్ కార్యకర్తలను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, , రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ తప్పెట్ల విజయకుమారి వెంకట్రావు, దేవస్థానం చైర్మన్లు నెక్కంటి రామలింగేశ్వరరావు, కుక్కల కిరణ్, మనవర్తి విజయకుమార్, కడలి సత్యనారాయణ, గణేషుల సుబ్బారావు, దేవరపు సూర్యనారాయణ, బొంతు శ్రీనివాస్, కోళ్ల రాజారావు, అడ్డాల సూర్యప్రసాద్, గుత్తుల రామకృష్ణ, ఆరుపల్లి శ్రీను, పెచ్చెట్టి రామారావు పాల్గొన్నారు. కొడమంచిలిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ చైర్మన్ సుంకర ఇందిర, మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాక సురేష్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ బాలనాగు నరేష్, ఏఎంసీ డైరక్టరు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనరు ఇంజేటి సుగుణరాజులు పాల్గొన్నారు.

యలమంచిలిలో...

యలమంచిలి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో జగనన్న పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని మేడపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడపాడులో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి మరణం తరువాత విపత్కర పరిస్థితుల్లో ఆవిర్భవించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడిందన్నారు. పుష్కర కాల ప్రయాణంలో ప్రజా సంక్షేమమే పరమావధిగా జగనన్న ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. జగనన్న పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు, యువకులకు, మహిళలకు సమన్యాయం జరిగిందన్నారు. సర్పంచ్ గంటా శాంతకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ పార్టీ నాయకులు గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, కుక్కల ఆంజనేయులు, కుక్కల సూరయ్య, ఉండ్రాజవరపు ఆంజనేయులు, గంధం రాజేంద్రప్రసాద్, ముద్దల వీరన్న తదితరులు

పెనుమంట్రలో..

పెనుమంట్ర: పుష్కర కాలంగా అనేక కష్టనష్టాలతో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీని ప్రజలకోసం ముందుకు నడపించి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నామని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు) అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెనుమంట్ర గ్రామంలోని గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి నివాసంలో ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కేకును కట్ చేసారు. ఈ సందర్భంగా వాసు రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజల కోసం పనిచేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నాయకురాలు కర్రి అనురాధ పాల్గొన్నారు.



ఇలపర్రులో పండుగలా ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



నరసాపురంలో వైఎస్సార్ సీపీ దినోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు



మేడపాడులో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

వైభవంగా అమ్మవార్ల జాతరలు



మడుగు మహాలక్ష్మమ్మ



గంగాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

పోడూరు: జిన్నూరు, మట్టపర్రు, ఉల్లంపర్రు మూడు గ్రామాల సరిహద్దు ప్రాంతంలో వెలిసిన శ్రీ మడుగు మహాలక్ష్మమ్మ అమ్మవారి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మూడు గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి జాతర పురస్కరించుకుని అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఆసాదులు నిర్వహించిన ఘటాల నృత్యాలు, బుట్ట బొమ్మలు, తీన్ మార్ డప్పులు, భక్త జనాన్ని ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ వెంపటాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ గుబ్బల ఆనంద రావు, కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వడ్డి పోలమాంబ, కుంచమాంబ జాతర మహోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని రెల్లిపేటలో కొలువై ఉన్న వడ్డిపోలమాంబ, కుంచమాంబ జాతర మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఈ ఉత్సవాలు 2011 తర్వాత నిర్వహించలేదని రెల్లికుల సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 12 నుంచి వచ్చే నెల ఏప్రియల్ 25వ తేది వరకూ ఈ ఉత్సవాలు 45 రోజులు పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ముందుగా గంగాలమ్మను పిలిచే కార్యక్రమంలో కాలువ గట్టుకు వెళ్లి గంగాలమ్మకు పూజలు చేసి చీర, పసుపు, కుంకుమలు అందజేసిన అనంతరం భక్తులు స్నానాలు ఆచరించిన ఉత్సవాలు ప్రారంభించారు. ఇక నుంచి ప్రతీ రోజు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రెల్లికుల సంక్షేమ సంఘం సభ్యులు తెలిపారు.

ఘనంగా సూర్యహోమం



సూర్య హోమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో పాలకొల్లు పట్టణంలో సరస్వతి శిశుమందిర్‌లో మొదలుపెట్టిన సూర్య హోమం ఆదివారం 146వ వారానికి చేరుకుంది. స్థానిక కోడిగట్టు సరస్వతి శిశుమందిర్‌లో సూర్య హోమం ఘనంగా నిర్వహించారు. పురోహితులు రవీంద్ర బ్రహ్మత్వంలో ఈ హోమం ఏర్పాటు చేశారు. ప్రతీ ఆదివారం సూర్యహోమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కేవీఎల్ నరసింహరావు తెలిపారు. ప్రతీ ఆదివారం జరిగే ఈ సూర్య హోమంలో పాల్గొనే భక్తులు కోడిగట్టు సరస్వతి శిశుమందిర్ వద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం



ఎమ్మెల్సీ ఎన్నిక ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఆర్వో విజయలక్ష్మి

నరసాపురం రూరల్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ పోలింగ్ జరగనుంది. ఈ పోలింగ్ కేంద్రంలో జిల్లాలోని పది మండలాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్‌లు మొత్తంగా 229 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో మహిళా ఓటర్లు 105, 124 మంది పురుష ఓటర్లు ఉన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ మనోహరాచారి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను డీఆర్వో కృష్ణవేణి ఆధ్వర్యంలో పరిశీలించారు.

శ్రీ కృష్ణ ఆలయం తృతీయ వార్షికోత్సవం



శ్రీకృష్ణునికి అభిషేకం చేస్తున్న అర్చకులు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని కెనాల్ రోడ్డు ఎర్రవంతెన వద్ద కొలువై ఉన్న శ్రీకృష్ణ ఆలయం తృతీయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామి వారికి భక్తులు గొట్టుముక్కల వెంకట రామరాజు, రమాదేవి దంపతులు పంచామృతాభిషేకం చేయించారు. పూలపల్లి వీర రాఘవ వేణు గోపాలచార్యుల బ్రహ్మత్వంలో స్వామివారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, సెక్రటరీ ఇయ్యపు భాస్కరరావు, ట్రెజరర్ ముగడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.